TGTEL/25/A0827

# ప్రజా దివాన్

తెలుగు దినపత్రిక

విలేఖరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని వెలియజేస్తూ... విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ... ప్రజల సాధకబాధకాల్లో మమేకమై పరిష్కార మార్గాలపై ప్రేరణ కలిగించాలి అనుకుంటున్నారా..? బాధ్యతాయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా ... ? అయితే రండి ... అక్షరాన్ని అనుకున్న విధంగా రాద్దాం..

సెల్ : 9440060406

నియోజకవర్గ ఇంచార్జ్‌లు, జిల్లా స్టాఫర్‌లు మండల రిపోర్టల్‌లు కావలెను...

సంపుటి : 1 | సంచిక :130 | prajadivvs57@gmail. com | సోమవారం 30, మార్చి 2026 | ఎడిటర్: ఎస్ ఎన్ డి మౌనిక రవికుమార్ | పేజీలు : 4 | వెల : 3/-



## రావద్దన్నారు.. పదవి పోతుందన్నారు

- నొయిడా సెంటిమెంట్‌ను తుడిచిపెట్టాం..
- మూఢనమ్మకాలతో అభివృద్ధిని గాలికొదిలేశారు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

4

ఉత్తరప్రదేశ్ పర్యటనలో భాగంగా శనివారం నొయిడా అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, గత పాలకుల తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న 'నొయిడా సెంటిమెంట్' కారణంగానే గత నాయకులు ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని ఆయన విమర్శించారు.

## అయోధ్యలో అగ్నిప్రమాదం

- అగ్నికి ఆహుతి అయిన యజ్ఞశాల పందిళ్లు
- ప్రమాదంలో ప్రాణనష్టం లేదని వివరణ





## మూసీని అడ్డుకుంటే శివతాండవమే

అడ్డుకున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారు

మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం

దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం

మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సీఎం రేవంత్

2

# అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణ

### రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా అన్నింటిపైనా దర్యాప్తు

- రాఘవ కన్‌స్ట్రక్షన్ సహా అన్నింటిపైనా దర్యాప్తు
- అక్రమాలను సహించేది లేదని వెల్లడి
- ప్రభుత్వ ఖజానాకు గండికొడితే ఊరుకోం
- అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



"మైనింగ్, ఇసుక తవ్వకాలపై సీబీసీఐడీ విచారణకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ మేరకు శాసనసభలో ప్రకటించారు. సిరిసిల్ల, నేరెళ్ల ఇసుక మాఫియాపై విచారణ జరిపిస్తాం. సంతోష్‌రావు, ఆయన తండ్రి రవీందర్‌రావుపై విచారణకు ప్రభుత్వం సిద్ధం అని తెలిపారు. గంగుల కమలాకర్ అక్రమ గ్రానైట్ మైనింగ్, వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్‌పై విచారణకు సిద్ధం అని ప్రకటించారు."

రాఘవ కన్‌స్ట్రక్షన్ తోపాటు అన్నింటిపై సీబీసీఐడీ విచారణకు ఆదేశిస్తున్నాం అని తెలిపారు. విచారణలో నిజాలు నిగ్గు తేల్చి శాసనసభలో నివేదిక పెడతాం. ఇసుక మాఫియా, అక్రమాలకు పాల్పడింది బీఆర్ఎస్ నేతలు, వారి బంధువులే. వద్దిరాజు రవిచంద్ర వంటివారిని బెదిరించి దారిలోకి తెచ్చుకున్నారు. స్వయంగా హరీశ్‌రావు తమ్ముడు మహేశ్వర్‌రావు ఇసుక మాఫియా నడిపారు. అతడి అక్రమాల వల్లే కేటీఆర్ మైనింగ్ శాఖను తీసుకున్నారని రేవంత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ఖజానాకు గండి కొడుతూ సాగే అక్రమ మైనింగ్ వ్యవహారాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో అత్యంత కఠినమైన వైఖరిని ప్రదర్శించారు.

మిగతా 2 లో

## తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం

ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సీఎం

## చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

వివరాలు 2వ పేజీలో

## ప్రభుత్వ ఆధీనంలోకి మెట్రో

అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

మెట్రో విస్తరణకు మార్గం సుగమం


తీర్మానం ప్రవేశ పెట్టిన సీఎం రేవంత్

.. వివరాలు 2లో



## పోలీస్ శాఖపై నిర్లక్ష్యం

- నియామకాల్లో తీరని జాప్యం
- ఆర్టీసీ, బీసీ, సంక్షేమంలోనూ అదే వైఖరి
- అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్



## మరోమారు పెరిగిన బంగారం ధరలు



2

## కాళేశ్వరం అవినీతికి కేసీఆర్ బాధ్యుడు

- అవినీతిని పట్టుకోవడంలో సీఎం రేవంత్ విఫలం
- కవితకు ప్రజాదరణ ఉంటే ఆదరిస్తారు
- మీడియాతో కేంద్రమంత్రి బండి సంజయ్




## భద్రాచలంలో గవర్నర్ దంపతులు



## మొజ్తబా ఖమేనీ మృతి?

ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

తదుపరి లక్ష్యం క్యూబా అంటూ హెచ్చరికలు





## 'లాక్‌డౌన్' ప్రసక్తే లేదు..

వదంతులు నమ్మొద్దు

కేంద్ర ప్రభుత్వం



# చిన్నారులకు పౌష్టికాహారం తొలిముద్ద

## పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి

## అంగన్‌వాడీలకు సొంత భవనాలు నిర్మిస్తామని హామీ

## అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లు అందచేత

దేశంలో ప్రస్తుతం ఆహారభద్రత ఉంది కానీ, పౌష్టికాహారం అందట్లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శాసనసభ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం కింద 'తొలిముద్ద' కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రెడీ టూ కుక్ ఫుడ్ ఉప్మా, కిచిడీ మిక్స్ ను బ్రేక్ ఫాస్ట్‌గా అందించనుంది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ అమలు చేయడం వెనుక సహేతుక కారణం ఉందన్నారు. బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టికాహారం అందిస్తున్నాం. పిల్లలకు పౌష్టికాహారం అందితేనే మానసిక ఎదుగుదల ఉంటుందన్నారు. అంగన్వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబసభ్యుల్లా భావిస్తోంది. వారి సమస్యలపై ఎప్పటికప్పుడు చర్చిస్తున్నాం. అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉండటానికి వీల్లేదు. సొంత భవనాలు నిర్మించే చర్యలు చేపట్టాం. సమతులాహారం లేకపోవడం వల్లే ఎక్కువ సమస్యలు వస్తున్నాయని సీఎం అన్నారు. గతంలో దేశంలో నిరక్షరాస్యతను తగ్గించేందుకు, వ్యవసాయ అభివృద్ధికి తొలి ప్రధాని నెహ్రూ ఎడ్యుకేషన్, ఇరిగేషన్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం ఆహార భద్రతఉంది.. కానీ పౌష్టికాహారం అందడం లేదు. అందుకే ప్రభుత్వం బిడ్డ కడుపులో ఉన్నప్పటి నుంచే తల్లికి పౌష్టిక ఆహారం అందిస్తోంది. అందుకే తాజాగా బ్రేక్ ఫాస్ట్ స్కీంను కూడా ప్రారభించాము. ప్రభుత్వం ఎంత మంచి ప్రణాళికలు చేసినా.. అమలు చేయాల్సింది అంగన్వాడీ టీచర్లు మాత్రమే. అందుకే ఈ ప్రభుత్వం మీపై గురుతర బాధ్యత పెట్టిందని రేవంత్ రెడ్డి అన్నారు. సందర్భంగా అంగన్‌వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్లు సీఎం రేవంత్ రెడ్డి పంపిణీ చేశారు. అంగన్వాడీ భవనాలు నిర్మించేందుకు అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఏ మాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా మీ సమస్యలనే పరిష్కరిస్తామని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రులు సీతక్క, కొండా సురేఖ, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫహీం, చైల్డ్ వెల్ఫేర్ కమిషన్ చైర్మన్ సీతా దయాకర్‌రెడ్డి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖపై తీవ్ర నిర్లక్ష్యం

## నియామకాల్లో తీరని జాప్యం

## ఆర్టీసీ, బీసీ, సంక్షేమంలోనూ అదే వైఖరి

## అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ వాకౌట్

పోలీసులు, ఆర్టీసీ, బీసీ సంక్షేమంపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా అసెంబ్లీ నుంచి బీఆర్ఎస్ సభ్యులు వాకౌట్ చేశారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. పోలీస్ నియామకాల్లో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. వడ్డించేవాడు మనవాడు అయితే ఎక్కడున్నా లడ్డూ వస్తుందని అంటారు.. కానీ ముఖ్యమంత్రి వద్దనే పోలీసు శాఖ ఉన్నప్పటికీ ఇంత నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని అన్నారు. రాత్రింబవళ్లు కష్టపడే వారు పోలీసులు అని.. రాష్ట్రం కోసం సమాజం పనిచేస్తున్నారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులను కేసీఆర్ ఎంతగానో గౌరవించారని అన్నారు. 40, 50 పోస్టులను భర్తీ చేశారని తెలిపారు. కొత్త కమిషనరేట్లను ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం పోలీసుల సంక్షేమంపై తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని మండిపడ్డారు. కొన్ని జిల్లాలకు మాత్రమే టీఏలు, డీఏలు ఇస్తున్నారని తెలిపారు. ఏడు టీఏ బిల్లులు, మూడు సరెండర్ లీవులు, ఐదు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. పోలీసుల భద్రత పథకాన్ని ఒక లక్షకు మాత్రమే పరిమితం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు శాఖలో ప్రమోషన్లను పక్కనబెట్టారని హరీశ్‌రావు తెలిపారు. పోలీసులకు ఈహెచ్ఎస్‌ను ఇంప్లిమెంట్ చేస్తలేరని పేర్కొన్నారు. 2024 తర్వాత ఇప్పటివరకు పోలీస్ రిక్రూట్‌మెంట్ చేపట్టలేదని అన్నారు. అభ్యర్థులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గత సంవత్సరం కంటే 400 కోట్ల బడ్జెట్‌ను ఎందుకు తగ్గించారని హరీశ్‌రావు ప్రశ్నించారు. పెంచాల్సిన బడ్జెట్ ఎందుకు తగ్గిందని నిలదీశారు. మా ప్రశ్నలకు మంత్రి నుంచి ఎలాంటి అస్యూరెన్స్ లేదని మండిపడ్డారు. అలాగే ఆర్టీసీ ఉద్యోగులకు , కార్మికులకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని హరీశ్‌రావు అన్నారు. పోలీసుల టీఏలు, డీఏలు, సరెండర్ లీవులు విడుదల చేయనందుకు నిరసనగా, పోలీసుల ఆరోగ్య భద్రతా పథకంపై భరోసా ఇవ్వనందుకు నిరసనగా, పోలీసు శాఖలో ఉన్న 17వేల ఖాళీల భర్తీపై సమాధానం చెప్పనందుకు నిరసనగా, పోలీసులకు కొత్త వాహనాల విషయంలో సమాధానం చెప్పనందుకు నిరసనగా, బీసీల ఆత్మగౌరవ విషయంలో స్పష్టత ఇవ్వనందుకు నిరసనగా, బీసీ సబ్ ఎ÷-లాన్ నిదుల కేటాయింపుపై వైఖరి చెప్పనందుకు నిరసనగా, ప్రభుత్వ ఉద్యోగులుగా ఆర్టీసీ ఉద్యోగుల అపాయింటెడ్ డేట్ చెప్పనందుకు నిరసనగా వాకౌట్ చేస్తున్నామని ప్రకటించారు.

# మరోమారు పెరిగిన బంగారం ధరలు



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియా ఉద్రిక్తతల నేపథ్యంలో బంగారం, వెండి ధరల్లో అంచనాలకు అందని మార్పులు చోటుచేసుకుంటున్నాయి. గత రెండు రోజులుగా ధరల్లో ఓ మోస్తరు మార్పులు కనిపించినప్పటికీ నేడు అనూహ్యంగా భారీ స్థాయిలో ధరలు పెరిగాయి. భారత్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర సగటున రూ.2,500 మేర పెరిగింది. కిలో వెండి ధరలో రూ.5 వేల మేర పెరుగుదల కనిపించింది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, నేడు (మార్చి 28) ఉదయం 10.00 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,48,090కు చేరుకుంది. నిన్నటి ముగింపుతో పోలిస్తే ధర రూ.2,510 మేర పెరిగింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.2,300ల మేర పెరిగి రూ.1,35,750కు చేరుకుంది. కిలో వెండి ధర నిన్నటితో పోలిస్తే రూ.5 వేల మేర ఎగబాకింది. ప్రస్తుతం రూ.2.5 లక్షల వద్ద కొనసాగుతోంది. ఇక అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ల పసిడి ధర 4,492 డాలర్ల వద్ద కదలాడుతోంది. ఔన్స్ వెండి ధర 69 డాలర్లుగా ఉంది.

# అక్రమ మైనింగ్‌పై సీబీసీఐడీ విచారణ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ ఆదాయానికి ఎక్కడ గండి పడినా, ఖనిజ సంపద దోపిడీకి గురైనా తాము చూస్తూ ఊరుకోబోమని, అక్రమాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన రాఘవ కన్స్ట్రక్షన్స్ అంశంపై ముఖ్యమంత్రి సాక్ష్యాధారాలతో సమాధానమిస్తూ, ఇప్పటికే ఆ సంస్థకు నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మైనింగ్ శాఖ జరిపిన విచారణలో భాగంగా రాఘవ కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నుండి భారీ మొత్తంలో పన్నులు వసూలు చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు. సినరేజ్ ఛార్జీల కింద రూ. 1,52,97,825, అలాగే పర్మిట్ ఫీజు కింద రూ. 22,25,446 మొత్తాన్ని ప్రభుత్వం ఇప్పటికే ఆ సంస్థ నుండి కట్టించుకుందని ఆయన సభకు తెలిపారు. ఎవరైనా మంత్రుల పేర్లు చెప్పుకుని లేదా రాజకీయ పలుకుబడితో పన్నులు ఎగ్గొట్టాలని చూస్తే చట్టం తనపని తాను చేసుకుపోతుందని, ఖజానాకు రావాల్సిన ప్రతి పైసాను వసూలు చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయడంలో రాజీపడేది లేదని ఈ సందర్భంగా ఆయన తేల్చి చెప్పారు.

# తెలంగాణలో క్రీడా స్ఫూర్తికి చర్యలు

- గత పదేళ్లలో క్రీడలను పట్టించుకోని ప్రభుత్వం
- ఎల్బీ స్టేడియంలో ఎమ్మెల్యేల క్రీడలను ప్రారంభించిన సీఎం




ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రజాప్రతినిధుల స్పోర్ట్స్, కల్చరల్ మీట్‌ను తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు మంచి క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని కోరారు. తమ కేబినెట్‌లోనూ మంచి క్రీడాకారులు ఉన్నారన్నారు. ప్రజా జీవితంలో ఉన్నవారికి క్రీడలు ఓ ఉపశమనం అని సీఎం చెప్పుకొచ్చారు. తెలంగాణ ఒకప్పుడు క్రీడల రాజధానిగా ఉండేది. కానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కనుమరుగైందన్నారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. 'యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేందుకు యత్నిస్తున్నాం. ఫామ్‌హౌస్‌లు, పబ్బులు వంటివాటికి యువత దూరంగా ఉండాలి. బీఆర్ఎస్ ఆలోచనలు ఫామ్‌హౌస్‌లు, పబ్బుల్లో పార్టీలు, విందులే' అని ప్రతిపక్ష పార్టీపై విమర్శలు గుప్పించారు రేవంత్. ఎల్బీ స్టేడియాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేయడం సహా రాష్ట్రంలో క్రీడలను ప్రోత్సహిస్తున్నామని ఆయన అన్నారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తి నింపుతున్నామన్న ఆయన.. వారు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని కోరారు. 'స్పోర్ట్స్, కల్చరల్ మీట్-2026' పేరిట నిర్వహిస్తున్న ఈ పోటీలకు సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ ప్రసాద్‌కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, సలహాదారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఎమ్మెల్యేలతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఫుట్‌బాల్ ఆడారు. లెమన్ అండ్ స్పూన్ పోటీలో మంత్రి కొండా సురేఖ మొదటి బహుమతి గెలుచుకోగా.. ఎమ్మెల్యేలు యశస్విని రెడ్డి, రాగమయి రెండు, మూడు స్థానాల్లో నిలిచారు. క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. నిత్యం రాజకీయాల్లో మునిగి తేలుతూ, నిరంతరం సమస్యల పరిష్కారం కోసం విరామం లేకుండా పని చేసేవారికి ఇది అద్భుత అవకాశం అన్నారు. ఇక్కడ అద్భుతంగా ఆడలేకపోవచ్చు గానీ, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించేందుకు ఎల్బీ స్టేడియం వేదిక అవుతుందన్నారు. ఈ మైదానంలో శిక్షణ పొందిన వారు మంత్రివర్గంలో ఉన్నారు. క్రికెట్‌లో దేశానికి వన్నె తెచ్చిన అజారుద్దీన్ మంత్రివర్గ సభ్యుడిగా ఉన్నారు. రంజీ క్రికెట్ ఆడిన వాకిటి శ్రీహరి క్రీడా శాఖ మంత్రిగా ఉన్నారు. ఒకప్పుడు క్రీడలకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. కానీ, తెలంగాణ ఏర్పడిన తర్వాత క్రీడా స్ఫూర్తి కరవైంది. అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చాం. మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలని సీఎం కప్ పోటీలను నిర్వహించాం అన్నారు. క్రీడాకారులను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోంది. చదువుతోపాటు క్రీడల్లో ఆసక్తి పెంచుకోవాలని విద్యార్థులకు విజ్ఞప్తి చేస్తున్నా. క్రీడా స్ఫూర్తిని నింపేందుకే ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీని హైదరాబాద్ తీసుకొచ్చాం అని అన్నారు. దీనిపై ప్రతిపక్ష నాయకులు వివాదం సృష్టించే ప్రయత్నం చేశారు. మెస్సీ ఇక్కడికి వస్తే.. హైదరాబాద్ ఖ్యాతి ప్రపంచానికి తెలిసింది. ఎల్బీ స్టేడియం రాజకీయ కార్యకలాపాలకే పరిమితమైంది. దీనిని అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. గచ్చిబౌలి స్టేడియంను ప్రపంచ క్రీడా పోటీలు నిర్వహించేలా అభివృద్ధి చేయబోతున్నాం. బేగంపేట హాకీ క్రీడా మైదానాన్ని ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది. ఫుట్‌బాల్‌లో గతంలో దేశానికి మెడల్స్ తెచ్చిన వారిలో నలుగురు మన ప్రాంతానికి చెందినవారున్నారు. మళ్లీ ఆ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలని సంకల్పించాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.

# మూసీని అడ్డుకుంటే శివతాండవమే

- ప్రజలే అడ్డుకున్న వారికి బుద్ధి చెబుతారు
- మూసీ కాలుష్యాన్ని నిర్మూలనే మా లక్ష్యం
- దేవుడు మాకిచ్చిన అవకాశంగా చూస్తున్నాం
- మంచిరేవులలో ఓంకారేశ్వరాలయ శంకుస్థాపనలో సిఎం రేవంత్





రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి తీరుతామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం సరికాదని, ఆరు నూరైనా.. అక్కడి సూర్యుడు ఇక్కడ ఉదయించినా ఈ ప్రాజెక్టు ఆగదని తేల్చి చెప్పారు. శనివారం రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం మంచిరేవుల వద్ద ఓంకారేశ్వర ఆలయ నిర్మాణానికి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. అలాగే చేవెళ్లలోని ఎంకేపల్లి వద్ద ఆధునిక గోశాలకూ ఆయన శంకుస్థాపన చేశారు. కుటుంబసమేతంగా పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి ప్రసంగించారు. మంచిరేవుల ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. రాజకీయ కారణాలతో మూసీ పునరుజ్జీవనాన్ని అడ్డుకోవడం ఏ సంస్కృతి అంటూ ప్రశ్నించారు.. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి వేదిక. మూసీ పరీవాహకంలో చారిత్రక శివాలయాన్ని పునఃనిర్మించాలని ఈశ్వరుని ఆశీర్వాదంతో పనులు మొదలుపెట్టాం. దీనిపై పెడార్థాలు తీసి విమర్శించే వారిపై ప్రజలే శివతాండవం చేస్తారని హెచ్చరించారు. ఆరు నూరైనా ఈ ప్రాజెక్టు ఆగదు.. ఇది శివదీక్ష. రామప్ప శివుడి సాక్షిగా మూసీ ప్రక్షాళన చేసి ఈ ప్రాంతాన్ని దక్షిణ కాశీగా తీర్చిదిద్దుతాం. ఇది ఓట్ల కోసం.. నోట్ల కోసం చేస్తున్న పని కాదు. ఇది చరిత్రలో దేవుడి ఇచ్చిన గొప్ప అవకాశం.. ప్రజల పట్ల మాకున్న చిత్తశుద్ధి. ప్రజలే మాకు దేవుళ్లు. వారి ఆకాంక్షల మేరకే చేస్తున్నాం. చరిత్రాత్మక మందిరాన్ని నిర్మించుకోవడం ఒక చారిత్రక సందర్భం. ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఈ పని జరుగుతోందని అనుకోవట్లేదని సిఎం అన్నారు. శివుని ఆజ్ఞ లేనిదే చీమైనా కుట్టదంటారు. ఇది దైవేచ్ఛతో జరుగుతున్న కార్యక్రమం. 8 ఎకరాల్లో రూ.700కోట్లతో ఆలయాలను అభివృద్ధి చేస్తున్నాం. ఈ ప్రాంతానికి 1400 ఏళ్ల చరిత్ర ఉంది. ఈ చరిత్ర కనుమరుగు కాకుండా భవిష్యత్తు తరాలకు అందించాలన్నదే మా ప్రభుత్వ ఆలోచన. మూసీ నది పునరుజ్జీవనం చేయాలని చాలా మంది ప్రయత్నించారు. కారణాలు ఏవైనా ఆ ప్రయత్నాలు ముందుకు సాగలేదు. ఆ అవకాశం మనకు దక్కడం అదృష్టంగా భావిస్తున్నా అని వివరించారు.. విమర్శలు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా దేవుడే వాటిని తొలగిస్తాడు. తెలంగాణ పౌరులకు నా విజ్ఞప్తి ఒక్కటే. చరిత్రను గమనిస్తే నది పరీవాహకంలోనే నాగరికత అభివృద్ధి చెందింది. సముద్ర పరీవాహకంలో వ్యాపారం, ఆర్థిక అభివృద్ధి జరిగింది. మూసా, ఈసా నదులు ఉన్నా సరైన విధంగా మనం ఉపయోగించుకోలేదు. మానవ తప్పిదాలతోనే మూసీ కాలుష్య కారకంగా మారిందని దానిని మార్చాల్సిందేనని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, సిఎస్ రామకృష్ణారావు,డిజిపి శివధర్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆధీనంలోకి హైదరాబాద్ మెట్రో

## అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం ఆమోదం

## తీర్మానం ప్రవేశ పెట్టిన సిఎం రేవంత్

హైదరాబాద్ మహానగర రవాణా వ్యవస్థలో ఒక సరికొత్త అధ్యాయం మొదలైంది. ఇప్పటివరకు ప్రైవేట్ భాగస్వామ్యంతో నడుస్తున్న మెట్రో రైలు ప్రాజెక్టును ప్రభుత్వం పూర్తిగా తన స్వాధీనంలోకి తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి సభ ఏకగ్రీవంగా మద్దతు తెలిపింది. ఈ చారిత్రాత్మక నిర్ణయంతో మెట్రో రైలు ఇకపై పూర్తిస్థాయిలో ప్రభుత్వ ఆస్తిగా మారిపోనుంది. నగరవాసుల చిరకాల వాంఛ అయిన మెట్రో విస్తరణకు ఉన్న అడ్డంకులను తొలగించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సాహసోపేతమైన అడుగు వేసింది. మెట్రో స్వాధీన తీర్మానానికి తెలంగాణ అసెంబ్లీ ఆమోదం తెలిపింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ మెట్రో రైలును స్వాధీనం చేసుకోవడానికి సంబంధించి దాదాపు అన్ని పక్రియలు పూర్తయ్యాయి. ఈ నెల 31 నుంచి మెట్రో రైలును నడిపించేందుకు సర్కారు సిద్ధమైంది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైలు స్వాధీనానికి సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెట్రో స్వాధీన తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ మాట్లాడుతూ.. మెట్రో విస్తరణకు కేంద్రం సహకరించాలని కోరారు. విస్తరణ కోసమే మెట్రో స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్‌లో మెట్రో నెట్వర్క్‌ను భారీగా విస్తరించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రణాళికలను సిద్ధం చేసింది. అయితే ప్రస్తుతం ఫేజ్-1 ప్రైవేట్ నిర్వహణలో ఉండటం వల్ల, కొత్తగా చేపట్టబోయే ఫేజ్-2 పనులకు అనేక సాంకేతిక , చట్టపరమైన అడ్డంకులు ఎదురవు తున్నాయి. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం లేవనెత్తిన కొన్ని నిబంధనలను పరిష్కరించాలన్నా, మెట్రో విస్తరణ వేగంగా జరగాలన్నా మొత్తం నెట్వర్క్ ప్రభుత్వ ఆధీనంలో ఉండటం అత్యవసరమని ముఖ్యమంత్రి సభలో వివరించారు. అందుకే ఎల్ అండ్ టీ సంస్థ నుండి మెట్రో ఫేజ్-1ను 'హైదరాబాద్ మెట్రో రైల్వే లిమిటెడ్' ద్వారా స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వం గట్టిగా నిర్ణయించుకుందని వివరించారు. ఈ స్వాధీన పక్రియతో పాటు మెట్రోను నగరం నలుమూలలా విస్తరించేందుకు ప్రభుత్వం భారీ ప్రణాళికలను ఆవిష్కరించింది. ఫేజ్-2ఏ కింద సుమారు 76.4 కిలోమీటర్ల మేర కొత్త మార్గాల నిర్మాణం చేపట్టబోతుండగా, ఫేజ్-2బి కింద మరో 86.1 కిలోమీటర్ల విస్తరణ కోసం ఇప్పటికే కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారు. ఈ విస్తరణ పూర్తయితే హైదరాబాద్ ప్రజా రవాణా వ్యవస్థ అంతర్జాతీయ స్థాయికి చేరుకుంటుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది. నగరంలో వేగంగా పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా మెట్రో సేవలను మెరుగుపరచడమే ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం. ప్రభుత్వం నేరుగా నిర్వహణ బాధ్యతలు చేపట్టడం వల్ల భవిష్యత్తులో టిక్కెట్ ధరల నియంత్రణ, మెరుగైన సౌకర్యాలు , కొత్త మార్గాల అనుసంధానం మరింత సులభతరం కానుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఫేజ్-2 విస్తరణకు త్వరితగతిన ఆమోదం పొందేందుకు కూడా ఈ నిర్ణయం ఎంతగానో దోహదపడుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తానికి, మెట్రో రైలుపై ప్రభుత్వ పెత్తనం పెరగడం వల్ల సామాన్య ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయని, నగరం ప్రపంచ పటంలో ఒక అత్యాధునిక రవాణా వ్యవస్థ కలిగిన మెట్రోపాలిటన్‌గా నిలుస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అయితే అసెంబ్లీలో తీర్మానాలను ఏకపక్షంగా ఆమోదించడం సరికాదని ఎమ్మెల్యే హరీష్‌రావు పేర్కొన్నారు. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు. నష్టాలతో సతమతమవుతున్నామని, మెట్రో రైలు నిర్వహణ నుంచి తప్పుకొంటామని నాలుగైదేళ్లుగా ఎల్‌అండ్‌టీ సంస్థ చెబుతోంది. ఇదే విషయాన్ని గత సెప్టెంబరులో రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లింది. సుదీర్ఘ చర్చల తర్వాత ఎల్‌అండ్‌టీ వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.13 వేల కోట్ల రుణంతో పాటు సంస్థ ఈక్విటీ వాటా రూ.2 వేల కోట్లను చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. ఎల్‌అండ్‌టీ నుంచి మెట్రో రైలును టేకోవర్ చేసిన తర్వాత ఎలాంటి మార్పులు లేకుండానే ప్రభుత్వం కార్యకలాపాలను నిర్వహించనుంది. మెట్రో తీర్మానంపై సభలో చర్చించలేదని హరీష్ రావు అన్నారు. మెట్రో తీర్మాన ఆమోదం ఏకగ్రీవం కాదు.. ఏకపక్షం అంటూ మండిపడ్డారు.

# కాల్వ శ్రీరాంపూర్ మదీన మస్జిద్ నూతన కమిటీ




**కాల్వశ్రీరాంపూర్ మార్చి 29/ప్రజాదివాస్** మదీన మస్జిద్ నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు మదీనా మస్జిద్ కమిటీ సదర్ గా ఎండి రహీం, నాయక్ సదర్ గా ఎండి అబ్దుల్లా, సెక్రటరీ ఎండి ఇబ్రహీం, జాయింట్ సెక్రటరీ గా ఎండి నౌఫిల్ కార్యదర్శి గా ఎండి మాగుడుమ్ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది ఈ సందర్భంగా కొత్తగా ఎన్నికైన వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఎన్నుకున్నందుకు ముస్లిం సోదరులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మైనార్టీ సంఘం సభ్యులకు తోడ్పాటు అందిస్తూ మైనార్టీ సభ్యుల ఎదుగుదలకు తమ సహాయ సహకారాలు అందిస్తామని మైనార్టీలకు అందించే ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందిస్తామని తెలిపారు ఈ సమావేశం లో గ్రామ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# వంద పడకల ఆసుపత్రిని సందర్శించిన ఎంపీ బలరాం నాయక్

## - ఎంపీని సన్మానించిన గురిజాల





**మార్చి 29 భద్రాద్రి కొత్తగూడెం /ప్రజాదివాస్** మణుగూరులోని వంద పడకల ఆసుపత్రిని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ శనివారం సందర్శించారు. ఆసుపత్రికి వచ్చిన ఎంపి బలరాం నాయక్ కి ఆసుపత్రి సూపర్డెంట్ గౌరీ ప్రసాద్, కంటి వైద్యులు సంజీవరావు ఘన స్వాగతం పలికారు బలరాం నాయక్ తో పాటు ఆసుపత్రిని సందర్శించిన వారిలో సాయినేని వెంకటేశ్వర్లు, గురజాల గోపి,అక్షర మహిళా మండలి పూనెం సరోజ, రేణుక, డాకూరి సౌజన్యలు వున్నారు.

**బలరాం నాయక్ ను సన్మానించిన గురిజాల**

మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గురిజాల గోపి,యూత్ కాంగ్రెస్ నాయకులు గురిజాల సందీప్,అక్షర మహిళా మండలి సభ్యులు ఘనంగా సన్మానించారు.

# వాలీబాల్ కిట్ బహుకరించిన సర్పంచ్ నందాల మల్లేశం



**ధర్మారం, మార్చి 29 /ప్రజాదివాస్** ధర్మారం మండలం న్యూ కొత్తపల్లి గ్రామంలో పిల్లలు ఆడుకునేందుకు వాలీబాల్ కిట్‌ను గ్రామ సర్పంచ్ నందాల మల్లేశం ఆదివారం అందజేశారు. గ్రామంలో క్రీడలను ప్రోత్సహించేందుకు ఈ కిట్‌ను అందించినట్లు తెలిపారు. పిల్లలు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని ఆకాంక్షించారు. వేసవి సెలవుల్లో మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి క్రీడలతో సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఆగిడి సతీష్, స్థానికులు పాల్గొన్నారు.

# ఏప్రియల్ 4 న మణుగూరులో జరుగు యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయండి

## - అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పిలుపు

**మార్చి 29 భద్రాద్రి కొత్తగూడెం /ప్రజాదివాస్ :** ఏప్రియల్ 4 న సాయంత్రం 5 గంటలకు మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ఏప్రియల్ 4 న మణుగూరులో జరుగు యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయండి.

**అఖిలపక్ష పార్టీలు, ప్రజాసంఘాల పిలుపు.**

ఏప్రియల్ 4 న సాయంత్రం 5 గంటలకు మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని మణుగూరు అఖిలపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు ప్రజలను కోరారు. ఆదివారం మణుగూరు లోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమెరికా ప్రపంచ నియంతగా వ్యవహరిస్తూ, ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ, ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగానే గతంలో ఇరాక్, వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని, పసిపిల్లలను చంపిందన్నారు. ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు. ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్, డీజిల్, పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కావున ఏప్రియల్ 4 న సాయంత్రం మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సరెడ్డి. పుల్లారెడ్డి, డి. సుధాకర్( సిపిఐ), నెల్లూరు. నాగేశ్వరరావు( సిపిఎం), ఏ. చంద్రారెడ్డి (న్యూడెమోక్రసీ), ఎం. మోహన్ రావు(ఎం సి పి ఐ (యు), ఆర్. మధుసూదన్ రెడ్డి, (సిపిఐ ఎంఎల్



ప్రజాపందా), ఎండి రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), గడ్డం. వెంకటేశ్వర్లు (ఏఐటియుసి), ఎస్. సాంబశివరావు(సి ఐ టి యు), ఎస్ డి. నాజర్ పాషా(ఐ ఎఫ్ టి యు), ఎం. రాజేందర్(టి యు సి ఐ), పి. ఆదిలక్ష్మి (పి ఓ డబ్ల్యు) మాటా డారు. ఈ సమావేశంలో ఎండి. సర్వర్, ఎస్. వెంకట్రావు, బొల్లం. రాజు, దుర్గం. ప్రణయ్, మంగీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నియంతగా వ్యవహరిస్తూ, ప్రపంచ వనరుల మీద ఆధిపత్యం కోసం, ముఖ్యంగా ఆయిల్ నిక్షేపాల మీద ఆధిపత్యం కోసం ఆయిల్ నిల్వలు ఉన్న దేశాలపై ఆయా దేశాల సార్వభౌమాధికారాన్ని, అంతర్జాతీయ న్యాయ సూత్రాలను, ఐక్యరాజ్య సమితి నిబంధనలను ధిక్కరిస్తూ, ప్రపంచ దేశాలపై ఏకపక్షంగా దాడులు నిర్వహిస్తుందన్నారు. దానిలో భాగంగానే గతంలో ఇరాక్, వెనుజులా తదితర దేశాలపై దాడులు నిర్వహించిందన్నారు. ఇప్పుడు అమెరికా, ఇజ్రాయిల్ కలిసి ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం చేస్తూ ఆ దేశ అధ్యక్షుడిని కుటుంబంతో సహా చంపడమే కాకుండా ఆ దేశ ముఖ్య నాయకత్వాన్ని, పసిపిల్లలను చంపిందన్నారు. ఈ యుద్ధం వలన ఆయా దేశాల ప్రజలే కాకుండా ప్రపంచ ప్రజలు కూడా ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. ఈ యుద్ధ ప్రభావం మన భారతదేశంపై కూడా పడుతుందన్నారు. ఇప్పటికే ఈ యుద్ధం పేరుతో గ్యాస్, డీజిల్, పెట్రోల్ కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారు అన్నారు. ఈ యుద్ధం ఇలాగే కొనసాగితే గ్యాస్, డీజిల్, పెట్రోల్ కొరతతో అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగి సామాన్యుడు జీవించలేని దుర్భర పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కావున ఈ యుద్ధాన్ని వ్యతిరేకించవలసిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. కావున ఏప్రియల్ 4 న సాయంత్రం మణుగూరు లో జరిగే యుద్ధ వ్యతిరేక శాంతి ర్యాలీలో ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సరెడ్డి. పుల్లారెడ్డి, డి. సుధాకర్( సిపిఐ), నెల్లూరు. నాగేశ్వరరావు( సిపిఎం), ఏ. చంద్రారెడ్డి (న్యూడెమోక్రసీ), ఎం. మోహన్ రావు( ఎం సి పి ఐ (యు), ఆర్. మధుసూదన్ రెడ్డి, (సిపిఐ ఎంఎల్ ప్రజాపందా), ఎండి రఫీ (ముస్లిం మిల్లత్ కమిటీ), గడ్డం. వెంకటేశ్వర్లు (ఏఐటియుసి), ఎస్. సాంబశివరావు( సిఐటియు), ఎస్ డి. నాజర్ పాషా( ఐ ఎఫ్ టి యు), ఎం. రాజేందర్(టి యు సి ఐ), పి. ఆదిలక్ష్మి (పి ఓ డబ్ల్యు) మాట్లాడారు. ఈ సమావేశంలో ఎండి. సర్వర్, ఎస్. వెంకట్రావు, బొల్లం. రాజు, దుర్గం. ప్రణయ్, మంగీలాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే అయోధ్యలో రామమందిర నిర్మాణం సాధ్యమైంది

## - యూత్ అధ్యక్షులు వేల్పుల రాము





**జగిత్యాల జిల్లా 29 మార్చి /ప్రజాదివాస్** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండల కేంద్రంలో సామాజిక సేవా కార్యకర్తలు గంగాధర మధుసూదన్, సాతల్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న 'డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నామస్మరణ' కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ సబర్మతి యూత్ అధ్యక్షులు వేల్పుల రాము హాజరయ్యారు.తొలుత ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.?అనంతరం వేల్పుల రాము మాట్లాడుతూపపంచ మేధావి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం, అందులోని ఆర్టికల్స్ వల్లే 2024లో అయోధ్యలో రామమందిర నిర్మాణం చట్టబద్ధంగా సాధ్యమైందని ఆయన కొనియాడారు.యువత ఉన్నత చదువులు చదివి, అంబేద్కర్ ఆశయ సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. దేశంలో ఏ మార్పు రావాలన్నా అది రాజ్యాంగం ద్వారానే సాధ్యమని, అంబేద్కర్ దూరదృష్టిని ప్రతి ఒక్కరూ గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అశోక్, వేల్పుల రాజేష్, గొల్లపల్లి వెంకటేష్, కొలగాని ఉమేష్, పడాల సుదర్శన్, ఆవుల సాయి, కట్ట రవి, బోండ్ల రాజశేఖర్, జేరిపోతుల రాకేష్, వేల్పుల మహిపాల్, ఆవుల చంద్రశేఖర్, బోడపట్ల రాజ్ కుమార్, ముత్త వినిల్ తదితర అంబేద్కర్ వాదులు, గ్రామస్తులు పాల్గొన్నాం

# వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల పరీక్షలు

## - డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా నిర్వహణ

## - హాజరైన 12వేలకు పైగా మంది మహిళలు

**ముస్తాబాద్, మార్చి -29 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని వయోజన నిరక్షరాస్య మహిళలకు అమ్మకు అక్షరమాల కార్యక్రమం కింద పరీక్షలు నిర్వహించారు.కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశాలకు అనుగుణంగా డీఆర్డీఓ, మెప్మా ఆధ్వర్యంలో జిల్లాలోని 23,375 మంది వయోజన నిరక్షరాస్య మహిళలకు జిల్లాలోని అన్ని మండలాల్లోని గ్రామపంచాయతిల్లో అమ్మకు అక్షరమాలలి కార్యక్రమం కింద మూడు నెలల పాటు పుస్తకాలు అందజేసి, పాఠాలు బోధించారు.బోధన పూర్తి కాగా, జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో ఆదివారం వయోజన నిరక్షరాస్య మహిళలకు ఐకేపీ అధికారులు, సిబ్బంది పరీక్షలు నిర్వహించారు. మొత్తం 12,856 మంది పరీక్షలు రాశారు.వయోజన మహిళలు బోధన సద్వినియోగం చేసుకొని.. పరీక్షలకు హాజరయ్యారు. కార్యక్రమంలో ఐకేపీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## మన ఇసుక వాహనంకు అధికారిక వెబ్సైట్




**ముస్తాబాద్/ మార్చ్ 29 ప్రజా దివాస్** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట వేయాలను ఉద్దేశంతో నూతనంగా ఏర్పాటు చేసిన మన ఇసుక వాహనం అనే అధికారిక వెబ్సైట్ ద్వారా మాత్రమే ఇక నుండి ఇసుక రవాణా జరుగుతుందని ముస్తాబాద్ మండలంలోని ఇంటి నిర్మాణదారులు ఇసుక అవసరమున్నచో దళారులను ఆశ్రయించకుండా నేరుగా ప్రభుత్వ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని ముస్తాబాద్ మండల తహసీల్దార్ రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు మండల ప్రజలందరూ మన ఇసుక వాహన వెబ్సైట్ను విజ్ఞప్తి చేశారు

## ముస్తాబాద్ విద్యుత్ సబ్ స్టేషన్ లో సామర్థ్యం పెంపు



**ముస్తాబాద్/ మార్చ్ 29 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్స్టేషన్లో ఈరోజు 33/11 ఖఎ సబ్స్టేషన్లో సామర్థ్యం పెంపు తో తిరనున్న అధిక లోడ్ మరియు లో వోల్టేజ్ సమస్యలు ఉన్న 5 వీఎూ పవర్ ట్రాన్స్ఫార్మర్ తో పాట్టు మరొక్క 5వీఎూ కెపాసిటీ గల పవర్ ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసినట్టు ముస్తాబాద్ సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి తెలిపారు. ఈ సామర్థ్యం పెంపుకై చాలా కాలం గా ప్రయత్నాలు చేయగా నేడు కల నెరవేరడం ప్రజలకు సౌకర్యంగా ఉంటుందన్నారు ఈ కార్యక్రమంలో సెస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్



**ముస్తాబాద్/ మార్చ్ 29 ప్రజా దివాస్** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం గూడూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకట నర్సింగరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ(1)ఎదునూరి అంజవ్వ 15000(2)షేక్ మొహమ్మద్ 7500.(3) షేక్ మొహమ్మద్ 8000 రూ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ చీటి సునీత వెంకటనర్సింగరావు 2వ వార్డ్ మెంబర్ కాసులవద శ్రీనివాస్ 8వ వార్డ్ మెంబర్ పుల్లూరి సంతోష్ పార్టీ సీనియర్ నాయకులు ఎదునూరి శ్రీనివాస్ బి ఆర్ ఎస్ పార్టీ ముస్తాబాద్ మండల యూవ నాయకులు వంగూరి దిలీప్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి కోడూరి మనీష్

## చెరువులో గల్లంతై మొండయ్య, లక్ష్మీరాజం మృతి.. శోకసంద్రంలో ధర్మారం గ్రామం





**కొనరావుపేట/ప్రజాదివాస్ మార్చి 29** కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఆదివారం ఘోర విషాదం చోటుచేసుకుంది. గొర్రెలను స్నానం చేయించేందుకు వెళ్లిన ఇద్దరు గొర్రెల కాపరులు ప్రమాదవశాత్తు ఊర చెరువులో పడి మృతి చెరారు. మృతులను గ్రామానికి చెందిన మొండయ్య (49), లక్ష్మీరాజం (55)గా గుర్తించారు. స్థానికుల కథనం ప్రకారం.. మొండయ్య, లక్ష్మీరాజం తమ గొర్రెల మందను తీసుకుని గ్రామం శివారులోని ఊర చెరువు వద్దకు వెళ్లారు. గొర్రెలను నీటిలోకి దింపి స్నానం చేయిస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ఒకరు లోతులోకి వెళ్లి మునిగిపోగా, అతడిని కాపాడే ప్రయత్నంలో మరొకరు కూడా అదుపుతప్పి నీట మునిగారు. గమనించిన స్థానికులు కేకలు వేయడంతో గ్రామస్థులు అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని స్థానికుల సహాయంతో మృతదేహాలను వెలికితీశారు. చేతికి అందొచ్చిన వ్యక్తులు ఇలా అకస్మాత్తుగా మరణించడంతో మృతుల కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో ధర్మారం గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# మహిళా అక్షరాస్యతే సమాజానికి వెలుగు

**. రుద్రవరంలో సర్పంచ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ల పంపిణీ**

**చదువుకు వయస్సు అడ్డంకి కాదు.. అక్షరాస్యులుగా మారిన రుద్రవరం తల్లులు: సర్పంచ్ సునీత రాజిరెడ్డి**



**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 29** చదువుకు వయస్సుతో పనిలేదని, సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన మహిళలు నిరూపించారు. మహిళలు అక్షరాస్యులైనప్పుడే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందని గ్రామ సర్పంచ్ ఊరడి సునీత రాజిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మహిళా సంఘాల సభ్యులకు నిర్వహించిన అక్షరాస్యత తుది పరీక్షల కార్యక్రమం సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా జరిగింది. గ్రామంలోని చదువురాని మహిళా తల్లులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఆరు నెలల క్రితం పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేసి వీరికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు ఆదివారం జరిగిన పరీక్షల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ అక్షర జ్ఞానాన్ని ప్రదర్శించారు. అనంతరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి సర్పంచ్ సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అక్షర జ్ఞానం లేక ఇన్నాళ్లు ఇబ్బంది పడ్డ మహిళలు, నేడు తమ సంతకాన్ని తామే చేసుకునే స్థాయికి ఎదగడం గ్రామానికే గర్వకారణమని హర్షం వ్యక్తం చేశారు. ప్రతి మహిళా విద్యావంతురాలైనప్పుడే కుటుంబం, గ్రామం బాగుంటుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెజగం మహేష్, వార్డు సభ్యులు, కమ్యూనిటీ అసిస్టెంట్లు (జూూ), మహిళా సంఘాల సభ్యులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు. తమను అక్షరాస్యులుగా మార్చిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మల్లారంలో అక్షరాస్యత పరీక్షల్లో ఉత్సాహంగా పాల్గొన్న సంఘ సభ్యులు

**- మహిళా సాధికారతతోనే గ్రామ వికాసం: సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి**





**వేములవాడ/ప్రజాదివాస్ మార్చి 29** వేములవాడ గ్రామీణ మండలం మల్లారం గ్రామంలో మహిళా సంఘాల సభ్యులకు అక్షరాస్యత కార్యక్రమాన్ని నిర్వహించారు. చదువుకోవాలనే ఆసక్తి ఉన్న మహిళలకు గత కొంతకాలంగా శిక్షణ ఇచ్చి, ఆదివారం వారికి తుది పరీక్షలు పెట్టారు. సర్పంచ్ సంగం అర్పిత వీరారెడ్డి ఈ కార్యక్రమాన్ని దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ శిక్షణలో పాల్గొన్న మహిళలు తమ పేర్లు రాయడం, సంతకాలు చేయడం నేర్చుకున్నారు. పరీక్షలో వారు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తాము నేర్చుకున్న అక్షరాలను రాసి చూపించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి మహిళ చదువుకోవాలనే లక్ష్యంతో ఈ ప్రయత్నం చేశామని చెప్పారు. మహిళలు అక్షం –స్యులైతేనే కుటుంబానికి, గ్రామానికి మేలు జరుగుతుందన్నారు. వయఁస్సుతో సంబంధం లేకుండా మహిళలు ముందుకు వచ్చి చదువు నేర్చుకోవడం అభినంద నీయమని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, మహిళా సంఘాల ప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా సహారా బాధితుల డబ్బులు చెల్లించాలి: సిపిఎం డిమాండ్

**-రేపు (సోమవారం) బోయిన్‌పల్లి ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా: బాధితులకు పిలుపు**

**- కేంద్ర ప్రభుత్వం నిబంధనలు తొలగించాలి.. లేదంటే ఉద్యమం తప్పదు: గురజాల శ్రీధర్**



**బోయినపల్లి మండలం/ప్రజాదివాస్ మార్చి 29** బోయిన్‌పల్లి మండల కేంద్రంలో సహారా ఇండియా గ్రూప్ కంపెనీలో డబ్బులు డిపాజిట్ చేసిన బాధితులకు ప్రభుత్వం వెంటనే ఎలాంటి షరతులు లేకుండా నగదు అందించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్‌పల్లిలో సహారా బాధితులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో భవిష్యత్ కార్యాచరణను ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు తమ కష్టార్జితాన్ని అధిక వడ్డీ వస్తుందనే ఆశతో, భవిష్యత్ అవసరాల కోసం సహారాలో పొదుపు చేసుకున్నారని తెలిపారు. అయితే 2023లో సంస్థ అధినేత సుబ్రతా రాయ్ మరణం తర్వాత కంపెనీ మూతపడటంతో గడువు ముగిసినా డిపాజిటర్లకు సొమ్ము అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఏడాదిలోపు డబ్బులు చెల్లించాల్సి ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం అనేక నిబంధనలు, షరతులు పెడుతూ బాధితులను ఇబ్బందులకు గురిచేస్తోందని విమర్శించారు. బాధితులు కార్యాలయాల చుట్టూ తిరుగుతూ విసిగిపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే నగదు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బాధితు లందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరి ంచారు.ఈ సమస్యపై నిరసనగా రేపు సోమవారం మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు. ఈ ధర్నాకు మండలంలోని సహారా బాధితులందరూ అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులతో పాటు బాధితులు దుస జనార్ధన్, వాసాల నరసయ్య, ద్యవ విజయ, పాముల సత్తవ్వ, భీమనాదుని ఆంజనేయులు, మ్యాన్ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**బెట్టింగ్‌లు చేస్తే జైలుకే.. సమాచారం ఇవ్వాలని చందుర్తి ఎస్సై జె. రమేష్ పిలుపు..**




**చందూర్తి మండలం/ప్రజాదివాస్ మార్చి 29**ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్‌ల నేపథ్యంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చందుర్తి ఎస్సై జె. రమేష్ మండల ప్రజలను హెచ్చరించారు. క్రికెట్ జూదం వల్ల ఆర్థికంగా నష్టపోవడమే కాకుండా కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చందుర్తి మండల పరిధిలో ఎవరైనా బెట్టింగ్‌లు నిర్వహించినా లేదా వాటిని ప్రోత్సహించినా చట్టపరంగా కఠినంగా వ్యవహరిస్తామని స్పష్టం చేశారు. మీ ప్రాంతంలో ఎవరైనా బెట్టింగ్‌లకు పాల్పడుతున్నట్లు సమాచారం తెలిస్తే వెంటనే 100 డయల్ లేదా o9187126 56420 నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా యువత ఆశకు పోయి బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని, కష్టార్జితాన్ని వృథా చేసుకోవద్దని ఎస్సై రమేష్ విజ్ఞప్తి చేశారు.